సినిమా

కబడ్డీ ఆటకు ప్రోత్సాహం

క్రీడలకు సినీసెలబ్రిటీల ప్రోత్సాహాన్ని మెచ్చుకుని తీరాలి. ముఖ్యంగా క్రికెట్ ఒక్కటే ఆట అనుకునే యువజనానికి కబడ్డీ, కోకో, వాలీబాల్ లాంటి సాంప్రదాయక క్రీడల్ని ఇటీవలి కాలంలో పరిచయం చేస్తున్నారు. పల్లె పట్టు సాంప్రదాయ క్రీడలకు గుర్తింపు దక్కేందుకు కృషి చేస్తున్నారు. ఇదివరకూ కబడ్డీ టీవీ ప్రీమియర్‌లకు రానా, అభిషేక్ బచ్చన్ బోలెడంత ప్రచారం చేశారు. యువహీరోలు రానా, శ్రీకాంత్, తరుణ్ లాంటి వాళ్ల నుంచి క్రీడలకు బోలెడంత ప్రచారం దక్కుతోంది. ఇకపోతే దర్శకుల్లో ఎస్.ఎస్.రాజమౌళి నిరంతరం సామాజిక మాధ్యమాల్లో భారతదేశం సాధించే పతకాలపై మెప్పుకోలు వ్యాఖ్యలు చేస్తారు. ప్రతిభావంతుల్ని ప్రోత్సహిస్తారు. జక్కన్న తనయుడు కార్తికేయ సైతం క్రీడాభిమాని. క్రికెట్, కబడ్డీ వంటి ఆటలంటే చెవి కోసుకుంటాడు. అలానే నిర్మాతల్లో వారాహి చలనచిత్రం అధినేత సాయి కొర్రపాటి క్రీడలంటే ఎంతో ఆసక్తి కనబరుస్తారు. ప్రస్తుతం రాజమౌళి వారసుడు కార్తికేయతో కలిసి నల్గొండ ఈగిల్స్ కబడ్డీ టీమ్‌కి అయన బ్యాకప్ అందిస్తున్నారు. ఇటీవలే తెలంగాణ ప్రీమియర్ కబడ్డీ (టీపీకె) సీజన్ 2 టోర్నీకి ఆ ఇరువురూ బ్రాండ్ ప్రమోషన్ చేస్తున్నారు. ఈ టోర్నీ ప్రారంభోత్సవ వేడుకలో నల్గొండ ఈగిల్ టీమ్‌తో నిర్మాత సాయికొర్రపాటి ఫోటో దిగారు. దానిని కార్తికేయ తన ట్విట్టర్‌లో అభిమానులకు షేర్ చేశారు.

మెల్‌బోర్న్ మెరుపుల మెరిసే దానా

టెలిఫోన్ ధ్వనిలా నవ్వే దానా... మెల్బోర్న్ మెరుపుల మెరిసే దానా... డిజిటల్లో చెక్కిన స్వరమా... ఎలిజబెత్ టేలర్ తరమా... జాకీర్ హుస్సేన్ తబలా నువ్వేనా.... సోనా సోనా నీ అందం చందనమేనా. సోనా సోనా నువ్వు లేటెస్ట్ సెల్యులర్ వా.. కంప్యూటర్ తో నిన్ను ఆ బ్రహ్మే చెక్కేనా..!

'భారతీయుడు' చిత్రంలోనిది ఈ పాట. భువన చంద్ర రాసిన పాటకు ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందించారు. ఇదిగో ఇక్కడ కనిపిస్తున్న తళాంగుతళుకుల్ని వీక్షించాక ఆ పాట గుర్తుకు రావాల్సిందే. అల్ట్రా మోడ్రన్ డ్రెస్సుల్లో వయ్యారాల వడ్డనలు చేశారు ఈ భామలంతా. అందాల కథానాయికలు శ్రీయ, అతిధీరావ్ హైదరీ, నభా నటేష్, మాళవిక శర్మ, సంజన వంటి తారలు ఇటీవలే సైమా అవార్డుల కార్యక్రమంలో ఇలా తళుక్కుమన్నారు. ఈ వేడుకలో సదరు నాయికలు పురస్కారాలు అందుకున్నారు. అలానే ఉత్తమ సినిమాగా బాహుబలి –2, విమర్శకుల ప్రశంసలు పొందిన సినిమాగా 'గౌతమిపుత్ర శాతకర్ణి' చిత్రం అవార్డులు గెలుచుకున్నాయి. బాలకృష్ణ, ప్రభాస్, రానా పురస్కారాలు దక్కినవారి జాబితాలో ఉన్నారు.

రఫ్‌గా కనిపిస్తారు కానీ..! మాట వింటారు..

ఫర్లేదు!!

ఎన్టీఆర్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న సినిమా 'అరవింద సమేత'. చిత్రీకరణ వేగంగా పూర్తవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో కీలక సన్నివేశాల చిత్రణ సాగుతోంది. సెప్టెంబర్ చివరి వారం నాటికి టాకీ పూర్తిచేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తి చేస్తారు. సెప్టెంబర్ 20న ఆడియో విడుదల కానుంది. దసరా కానుకగా అక్టోబర్ 10న సినిమా విడుదల చేయనున్నారు. అయితే ఆడియో ఈవెంట్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉందింకా. తాజాగా ఈ మూవీ నుంచి ఓ సింగిల్ ని రిలీజ్ చేసింది యూనిట్. అనగ నగనగ అరవిందట తనమేరు... అంటూ సాగే పాటను ఆవిష్కరించారు. "రఫ్‌గా కనిపిస్తారు కానీ..! మాట వింటారు.. ఫర్లేదు!!" అంటూ కథానాయిక పూజా హెగ్డే డైలాగ్‌తో ఈ పాట ప్రారంభం ఆకట్టుకుంది. తమన్ మరోసారి ఎన్టీఆర్‌కి అద్భుతమైన బాణీలు అందించారని ఈ పాట చెబుతోంది. తమన్ ఇదివరకూ ఎన్టీఆర్ నటించిన బృందావనం, రామయ్యా వస్తావయ్యా, రభస చిత్రాలకు సంగీతం అందించారు. ఈ కాంబినేషన్‌లో నాలుగో చిత్రమిది.

రెగ్యులర్ అత్తను కాను!

రెగ్యులర్‌గా చూసే అత్త–అల్లుళ్ల కామెడీకి భిన్నంగా ఉండే సినిమా ఇది. నా పాత్ర రెగ్యులర్ అత్త పాత్ర కాదు. కూతురంటే ప్రేమగా ఉండే అత్త, అంతకుమించి ఈగో ఉన్న అత్త.. నా రోల్ ఓ స్వీట్ సర్‌ప్రైజ్. నా పుట్టినరోజు కానుకగా సక్సెస్‌ని ఇచ్చినందకు ఆనందంగా ఉంది" అన్నారు రమ్యకృష్ణ. నాగచైతన్య– అనుఇమ్మాన్యుయేల్ జంటగా మారుతి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన 'శైలజారెడ్డి అల్లుడు' సక్సెస్ సందర్భంగా సీనియర్ నటి రమ్యకృష్ణ ముచ్చట్లివి..

రమ్యకృష్ణ మాట్లాడుతూ–"శైలజారెడ్డి పాత్ర విభిన్నమైనది. ఓ ఊరిలో ఆడవాళ్ళకి అన్యాయం జరిగితే ఎంతవరకైనా పోరాడే ధీరత్వం ఉన్న మహిళ శైలజ. కూతురు మీద ప్రేమ.. సమస్య వస్తే ఎదుర్కునే ధైర్యం ఉన్న పాత్ర ఇది. మారుతి ఈ పాత్రని మలిచిన విధానం చాలా బాగుంది. ఈ సినిమాలో నా రోల్ చూసేవారికి స్వీట్ సర్‌ప్రైజ్ లా వుంటుంది. ఈగోయిస్టిక్ రోల్. కాని సీన్స్ అన్నీ కొత్తగా వుంటాయి. కొత్త అత్త, కొత్త అల్లుడిని చూస్తారు. అత్తగా నాకు ఇగో, కూతురిగా అనూకి ఇగో. ఈ పాత్రను నేను ఎంజాయ్ చేశాను. సేమ్ నాలాంటి పాత్ర ఇంకొకటి నాకు తోడుగా వుంది.. కానీ చైతన్యకు మాత్రం ఫుల్ టెన్షన్. మా ముగ్గురి మధ్యలో నరేష్, ఫృధ్వి, వెన్నెల కిషోర్ పాత్రలు హాస్యాన్ని పండించాయి. కొన్ని సార్లు కామెడీకి షూట్ కూడా ఆపేసి నవ్వేవాళ్ళం.. నేను బాగా ఎంజాయ్ చేశాను" అన్నారు.

చైతన్య ఒదిగి ఉండే హీరో

నాగచైతన్య ఎంత ఎదిగినా ఒదిగి ఉండే హీరో. నటనలో ఎంతో పరిణతి చెందాడు. ముఖ్యంగా నన్ను, అనూని కన్విన్స్ చేసే సీన్‌లో చాలా ఈజ్ తో పరిణతితో ఫెర్ఫార్మెన్స్ ఇచ్చాడు.. మంచి ఆర్టిస్ట్.

మారుతికి భవిష్యత్ ఉంది

దర్శకుడు మారుతి.. స్పీడ్‌గా పని పూర్తి చేస్తారు. మిషన్‌లా ... ఇలా విరామం తీసుకుందామనుకుంటే.. అలా లొకేషన్‌లో అంతా రెడీ అని కాల్ చేస్తారు. వర్షం పడుతుంటే.. వదిలేస్తాడేమో అనుకున్నా.. ఆ గ్యాప్‌లో కూడా షూటింగ్ చేశారు. తనకు మంచి భవిష్యత్ ఉంది. వెరి గుడ్ ప్లానింగ్ ఉన్న దర్శకుడు. నా కెరీర్‌లో వేగంగా షూటింగ్ పూర్తి చేసిన చిత్రం శైలజారెడ్డి మాత్రమే. దర్శకుడు, ఆర్టిస్టుల్ని నమ్మి నిర్మాతలు కావాల్సినంత స్వేచ్ఛనిచ్చారు. రాజీ లేకుండా సినిమాని నిర్మించారు.

తదుపరి సినిమాలు..

నేను చేసిన వెరైటీ రోల్స్ మాత్రమే నన్ను ఆర్టిస్ట్‌గా నిలబెట్టాయి. అందుకే అలాంటి వైరైటీ రోల్స్ వస్తే తప్పకుండా చేస్తాను. శైలజారెడ్డి అల్లుడు చాలా మంచి చిత్రం.. కుటుంబ సమేతంగా అందరూ ఆస్వాధిస్తున్నారు. ఈ ఆదరణ ఇలానే కొనసాగాలని కోరుకుంటున్నా.

నీతోనే హాయ్ హాయ్ టీజర్

కేయస్ ప్రొడక్షన్స్ పతాకంపై డా.యలమంచిలి ప్రవీణ్ సమర్పణలో అరుణ్ తేజ్, చరిష్మా శ్రీకర్ జంటగా బియన్ రెడ్డి అభినయ దర్శకత్వంలో డా.యలమంచిలి ప్రవీణ్, డా.ఏయస్ కీర్తి, డా.జి.పార్థ సారధి రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం 'నీతోనే హాయ్ హాయ్'. హైదరాబాద్ లో హీరో శ్రీకాంత్ ట్రైలర్ ఆవిష్కరించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ" టైటిల్ చాలా హాయి హాయిగా ఉంది. వైద్య వృత్తిలో ఉంటూ సినిమా రంగం మీద ఇష్టంతో వచ్చి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాతలకు అభినందనలు. సినీ ఫీల్డ్‌లోకష్టాలు, నష్టాలు ఉంటాయి. కానీ సిన్సియర్‌గా కష్టపడితే మాత్రం కచ్చితంగా ఫలితం దక్కుతుంది. దర్శకుడు బియన్ రెడ్డి, దాసరిగారి లాంటి దర్శకుల వద్ద పని చేసిన అనుభవంతో ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారని టీజర్ చూస్తే తెలుస్తుంది. కొత్తవారైనా హీరో హీరోయిన్స్ చక్కటి నటన కనబరిచారని టీజర్ చూస్తే అర్థమవుతుంది. కంటెంట్ బావుంటే కొత్త, పాత లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఈ సినిమా కూడా విజయవంతం కావాలని కోరుకుంటూ యూనిట్ అందరికీ నా శుభాకాంక్షలు"అన్నారు. నిర్మాత డా.పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ..."ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సినిమా చేశాం. మా తొలి ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నా." అన్నారు. ఆనంద్, బెనర్జి, నారాయణరావు, ఏడిద శ్రీరామ్, జయచంద్ర, జబర్దస్త్ రాంప్రసాద్, శ్రీ ప్రియ, శిరీష, కృష్ణ ప్రియ తదితరులు ఈ చిత్రంలో నటించారు.

సెప్టెంబర్ 21న సామి

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన చిత్రం 'సామి'. 'సింగం, సింగం 2 , సింగం 3, పూజా' వంటి సూపర్ హిట్ సినిమాలతో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకమైన ముద్ర వేయించుకున్న హరి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది. పుష్యమి ఫిలిం మేకర్స్, ఎమ్.జి. ఔరా సినిమాస్ బ్యానర్లలో బెల్లం రామకృష్ణారెడ్డి, కావ్య వేణుగోపాల్ నిర్మిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ... "ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ట్రైలర్‌తోనే హరి దుమ్ము దులిపేశారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. విక్రమ్ నట విశ్వరూపం ఇందులో చూస్తారు.

హరి గురించి, ఆయన తీసే సినిమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన తక్కువగా మాట్లాడతారు. మొత్తం ఆయన సినిమాలే చూసుకుంటాయి. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం ఈ సినిమాకి పెద్ద ఎస్సెట్. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. చిత్రాన్ని సెప్టెంబర్ 21న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని అన్నారు.

బిత్తిరి సత్తి హీరోగా తుపాకీ రాముడు

పాపులర్ యాంకర్, నటుడు బిత్తిరిసత్తి కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'తుపాకీ రాముడు'. 'బతుకమ్మ' ఫేమ్, సీనియర్ దర్శకులు టి. ప్రభాకర్ దర్శకత్వంలో రసమయి ఫిలమ్స్ పతాకంపై రసమయి బాలకిషన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రెండు పాటలు మినహా చిత్రీకరణ పూర్తి చేసుకుని, శరవేగంగా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్ర మోషన్ పోస్టర్, ఫస్ట్ లుక్‌ను ప్రముఖ దర్శకుడు సుకుమార్ ఆవిష్కరించారు. దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ.. "బిత్తిరిసత్తిగా అందరికీ పరిచయమైన సత్తి.. తుపాకీ రాముడు చిత్రంలో మరో కోణంలో కనిపిస్తున్నారు. ఈ సినిమా సత్తికి మంచి బ్రేక్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

అలాగే దర్శకుడు ప్రభాకర్‌గారు నాకు పరిచయమైన తొలి దర్శకుడు. సీనియర్ దర్శకుడైన ప్రభాకర్‌గారు ఈ చిత్రాన్ని ఎంతో వినోదాత్మకంగా తెరకెక్కించి ఉంటారని ఆశిస్తున్నాను. ఈ చిత్రం అందరికీ మంచి పేరు, సక్సెస్‌ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.." అన్నారు.

నిర్మాత రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. "సత్తిని మా బ్యానర్‌లో హీరోగా పరిచయం చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ప్రేక్షకులని ఈ చిత్రం చక్కగా ఎంటర్‌టైన్ చేస్తుంది. సినిమా అంతా ఎంతో వినోదాత్మకంగా ఉంటుంది. ఈ చిత్రం సత్తికి మంచి పేరునే కాకుండా బిజీ నటుడిని కూడా చేస్తుంది. ఇంకా రెండు పాటలు చిత్రీకరణ జరపాల్సి ఉంది. నిర్మాణాంతర కార్యక్రమాలు కూడా దాదాపు చివరికి వచ్చాయి. త్వరలోనే ఇతర వివరాలను ప్రకటిస్తాము.." అన్నారు. బిత్తిరిసత్తి, ప్రియ, ఆర్.ఎస్. నందా, గౌతంరాజు, రవి ఆదేష్, అంబటి వెంకన్న, అనురాగ్, పోశం, మాధవి, గాయత్రి తదితరులు ఈ చిత్రంలో నటించారు.

రీమేక్ కాదు అడాప్టేషన్

సమంత ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'యు టర్న్'. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్, వివై కంబైన్స్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి, రాంబాబు బండారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆది పినిశెట్టి, రాహుల్ రవీంద్రన్, భూమిక కీలక పాత్రధారులు. ఈ సినిమా సెప్టెంబర్ 13న విడుదలైంది. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు పవన్‌కుమార్ ఇంటర్వ్యూ...

నిజ జీవితం ఆధారంగా..

యు టర్న్ తీసుకునే షాట్స్ ఉన్నాయి కదా.. ఆ ఫ్లై ఓవర్ బెంగుళూరులో ఉంది. అది డబుల్ రోడ్ ఫ్లై ఓవర్. అక్కడ ఆ సమస్య ఉండేది. 4,5 ఏళ్లు నేను ఆ ఫ్లై ఓవర్ మీద తిరిగేవాడిని. అప్పుడు అక్కడ కొన్ని ఇన్సిడెంట్స్ జరిగేవి. వాటిని చూస్తూ ఉండేవాడిని. అక్కడి నుంచి నేను ఆ ఐడియా డెవలప్ చేశాను. అంతకు మించి ఇంకేమీ కాదు.

రీమేక్ అంటే బోర్..

ఇందులో మేం చేసింది రీమేక్ కాదు. అడాప్టేషన్ చేశాం. లాస్ట్ 30 నిమిషాలు ఇక్కడ వేరుగా చేశాం. బిగినింగ్ పార్ట్‌లు మాత్రమే సేమ్. కన్నడలో లో బడ్జెట్, ఎక్స్ పెరిమెంటల్ అప్రోచ్‌తో చేశాం. కానీ ఇక్కడికి వచ్చేసరికి అది చాలా పెద్దదైంది. లార్జర్ దేన్ లైఫ్‌గా చేశాం. తెలుగులో చేసిన చివరి 30 నిమిషాలను తక్కువ బడ్జెట్లో కన్నడలో చేయలేకపోయాం. టెక్నికాలిటీస్ అక్కడితో పోలిస్తే ఇక్కడ బావున్నాయి. టైమ్ కూడా ఇక్కడ ఉన్నది.

కన్నడకి, తెలుగుకి తేడా...

కన్నడ వెర్షన్ చూసి కూడా చాన్నాళ్లయింది. అప్పుడు చేసినప్పుడు అది బాగా అనిపించింది. ఇప్పుడు ఇదే బాగా అనిపిస్తోంది.

ఆత్మల పై స్టడీ..

స్టడీ అంటే ఆత్మ అనేది గిల్ట్. మనం ఏదైనా తప్పు చేస్తే ఓ గిల్ట్ మనలో ఉంటుంది. ఆ గిల్ట్ నే మేం గోస్ట్ గా చూపించాం.

ఆ దెయ్యం ఆ రూట్లో వెళ్లిన ప్రతి ఒక్కరినీ శిక్షించడం ఎంత వరకు న్యాయం..

మామూలుగా మనం సిగ్నల్స్ జంప్ చేస్తాం. దానికి సిగ్గుపడం. పోలీసులు ఫైన్ వేసినా సిగ్గుపడం. కానీ అక్కడ జరిగేది తప్పు అయినప్పుడు సిగ్గుపడాలి, పశ్చాత్తాప పడాలి. అందుకే నేను ఈ సినిమాలో ప్రేక్షకులను భయపెట్టే ప్రయత్నం చేశాను. ఏదో ఒక భయం ఉంటే తప్ప మనం సరిగా ప్రవర్తించం. ఇది ఫిక్షనల్ థ్రిల్లర్. ఇప్పుడు నేను తమిళ్, తెలుగు ఆడియన్స్ ఫీడ్ బ్యాక్ చదువుతున్నా. ఇది యూనివర్శల్ సబ్జెక్ట్. అయినా ఒక్కొక్కరూ దాన్ని తీసుకునే విధానం అలాగే ఉంటుంది.

ఎడిటర్‌కి చెప్పే కోణం మాపించలేదు..

ఈ మొత్తం స్టోరీ ఐదు రోజుల్లో జరుగుతుంది. అందుకే ఎవరితోనూ చెప్పదు. సమస్యకు ఆమె సొల్యూషన్ తీసుకుని రావాలని అనుకుంటుంది. ఇక్కడ భూమిక కేరక్టర్‌ని చాలా ఎమోషనల్‌గా తెరకెక్కించాం.

సమంత అప్రోచ్ గురించి..

అవును. మా కన్నడ వెర్షన్ ట్రైలర్ విడుదలైనప్పుడు ఆమె చూశారు. మమ్మల్ని స్ట్రిక్ట్ పంపమని అడిగారు. నేను ఎలా పంపడం అని ఆలోచిస్తుండగా, ఆమె మరలా ఫాలో అప్ చేశారు. దాంతో డేర్ చేసి పంపించాను. చదివి హ్యాపీగా ఫీలయ్యారు. మధ్యలో ఒకసారి నాగచైతన్య మమ్మల్ని బెంగుళూరులో కలిశారు. ఆ తర్వాత మా కన్నడ వెర్షన్ విడుదలకు పది రోజుల ముందు నాగచైతన్య, సమంత బెంగుళూరు వచ్చి మమ్మల్ని కలిసి సినిమా చూశారు. మా సినిమా ప్రమోషన్లోనూ పాల్గొన్నారు. అప్పుడే సమంత ఈ సినిమాను చేస్తానన్నారు. కానీ ఆమెకు ఉన్న ప్రాజెక్టుల కారణంగా ఆమె ఈ సినిమాను చేయలేదు. ఇన్నాళ్లకు కుదిరింది.